నేడు ఉప్పునుంతల మండల సమావేశం

ఉప్పునుంతల, మే 21 : ఈనెల 22 న ఉదయం 10:30 గంటలకు ఉప్పునుంతల మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ అరుణ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో లక్ష్మణ్‌రావు మంగళవారం ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వంశీకృష్ణ హాజరవుతున్నారని, ఎంపీటీసీలు, జెడ్పీటీసీ, సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

24న బల్మూరులో..

బల్మూరు, మే 21 : మండల సర్వసభ్య సమావేశం ఈనెల 24న ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీపీ అరుణ, ఎంపీడీవో భాస్కర్ మంగళవారం తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని ఎంపీటీసీలు, కో-అప్షన్ సభ్యులు హాజరుకావాలన్నారు. అలాగే సమావేశానికి ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఎంపీ రాములు, జెడ్పీ చైర్మన్, జిల్లా ఉన్నత అధికారులు హాజరుకానున్నట్లు వారు పేర్కొన్నారు. అన్నిశాఖల అధికారులు అందరు తమ నివేదికలతో సమావేశానికి రావాలనివా రు సూచించారు.

ఆధునిక పద్ధతులతో..
అధిక లాభాలు పొందాలి

- కొల్లాపూర్ మామిడికి విదేశాల్లో మంచి గుర్తింపు ఉంది
- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

నాగర్‌కర్నూల్, మే 21 : నాగర్‌కర్నూల్ జిల్లాలోని మామిడి రైతులు ఆధునిక పద్ధతులతో మామిడి పండ్లను సాగు చేసి నాణ్యమైన పండ్ల ఉత్పత్తులతో అధిక లాభాలు పొందాలని కలెక్టర్ ఉదయ్‌కుమార్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నాగర్‌కర్నూల్ జిల్లా ఉద్యానశాఖ ఆధ్వర్యంలో మా మిడి సాగులో యాజమాన్య పద్ధతులతో మామిడి ఎగుమతులు అధిక లాభాలపై జిల్లా రైతులకు ఒకరోజు అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సు కు ముఖ్యఅతిథిగా కలెక్టర్ ఉదయ్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మామిడి రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ ప్రాం తం అన్ని పంటల సాగుకు అనుకూలమని రైతులు ఉద్యాన, మామిడి పంటలు సాగు చేస్తూ ఆర్థికంగా ఎదగాలన్నారు. కొల్లాపూర్ మామిడికి ప్రపంచ దేశాల్లోనే మంచి గుర్తింపు ఉందని, అందుకు అనుగుణంగా రైతులు నూతన వ్యవసాయ పద్ధతుల ద్వారా మార్కెట్‌కి అనుగుణంగా ఉత్పత్తులు చేసి అధిక లాభాలు గడించాలని సూచించారు. ప్రభు త్వం ఉద్యానవన పంటల సాగుకై అధిక ప్రాధాన్యం ఇస్తున్నదన్నారు. ఇప్పటికే జిల్లాలో 14,419 మంది రైతులు 33,523 ఎకరాల విస్తీర్ణంలో మామిడి తో టలు సాగు చేస్తున్నారని పేర్కొన్నారు. జిల్లాలో స్వ యం సహాయక మహిళా సంఘాల ఆధ్వర్యంలో రై తుల నుంచి మామిడికాయలు కొనుగోలు చేసి వివి ధ దేశాలకు ఎగుమతులు చేస్తూ లాభదాయకమైన మార్కెట్లను నిర్వహిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. కొల్లాపూర్ పరిసరాల్లో పండుతున్న మామిడి కాయలు మంచి రుచికరంగా విదేశాలకు ఎగుమతి చేసే విధంగా ఉంటుందన్నారు. అందుకు రైతులు అధునాతన మార్కెట్ పద్ధతుల మెళకువలను పాటిస్తూ దేశ విదేశాలకు జిల్లా నుంచి మామిడిని ఎగుమతి చేసి అధిక లాభాలు పొందాలని సూచించారు. జిల్లాలోని ఉద్యాన పంటలపై అధికారులు కల్పిస్తున్న అవగాహనను రైతులు సద్వినియోగం చేసుకొని తమ పంటల దిగుబడులతోపాటు అధిక లాభాల మార్కెటింగ్ మెళకువలను తెలుసుకోవాలని కలెక్టర్ సూచించారు. మామిడి రైతుకు మంచి దిగుబడులతోపాటు నాణ్యమైన పండ్లను ఎగుమతులు చేసి అధిక లాభాలు గడించాలనే విషయంపై ఉద్యానవన శాఖాధికారులు మామిడి రైతులకు సదస్సులో అవగాహన కల్పించారు. అనంతరం సదస్సును విజయవంతంగా నిర్వహించిన అధికారులను కలెక్టర్ శాలువాలతో సత్కరించి మెమెంటోను బహూకరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉద్యానశాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రేమ్‌సింగ్, నాబార్డు ఏజీఎం ఆర్ పీ. నాయుడు, జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ అధికారి చక్రపాణి, వనపర్తి జిల్లా ఉద్యానశాఖాధికారి సురేశ్, వికారాబాద్ ఉద్యానవన శాఖాధికారి కమల, రాష్ట్ర ఉద్యాన శాఖ అధికారి మహేశ్, నాబార్డు డీడీఎం మనోహర్‌రెడ్డి, డీఆర్‌డీఏ చిన్న ఓబులేషు, ఎల్‌డీఎం కౌశల్‌కిశోర్‌పాండే, కేవీకే పాలెం ఉద్యాన శాస్త్రవేత్త ఆదిశంకర్, ఉద్యానశాఖ కొల్లాపూర్ అధికారి లక్ష్మణ్, కల్వకుర్తి ఉద్యానశాఖాధికారి ఇమ్రాన్, మామిడి తోటల రైతులు పాల్గొన్నారు.

గిరిజన గురుకుల కళాశాల స్పాట్ అడ్మిషన్లు

అమ్రాబాద్, మే 21 : 2024-25 విద్యా సంవత్సరానికి మండలంలోని మన్ననూర్ గిరిజన గురుకుల పీవీటీజీ బాలుర జూనియర్ కళాశాలకు స్పాట్ అడ్మిషన్లు జరగనునట్లు కళాశాల, పాఠశాల ప్రిన్సిపాల్ నిమ్మల పద్మావతి మంగళవారం తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఈనెల 23వ తేదీన ఆర్‌సీవో కార్యాలయం తిరుమల హిల్స్ మహబూబ్‌నగర్‌లో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. సీఈసీ-29, హెచ్‌ఈసీ-34 మొత్తం 63 సీట్లకు అవకాశం ఉందని, విద్యార్థులు తమ ఒరిజినల్ ధ్రువపత్రాలతో పాటు రెండు జిరాక్స్ సెట్లు, 6 పాస్ ఫోర్ట్ సైజు ఫొటోలతో హాజరుకావాలని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు.

బెస్ట్ అవైలబుల్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నాగర్‌కర్నూల్, మే 21 : 2024-25 విద్యా సంవత్సరానికి గానూ నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన గిరిజన బాల బాలికలు బెస్ట్ అవైలబుల్ పాఠశాలలో అడ్మిషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కమలాకర్‌రెడ్డి మంగళవారం ప్రకటనలో తెలిపారు. 3, 5, 8 తరగతుల విద్యార్థులు ఈ పథకం(BAS) నకు అర్హులన్నారు. అదే విధంగా నాగర్‌కర్నూల్ జిల్లా యందు 3వ తరగతిలో 10 సీట్లు, 5వ తరగతిలో 6సీట్లు, 8వ తరగతిలో 4సీట్లతో మొత్తం 20 సీట్లు కేటాయించామని పేర్కొన్నారు. గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు నాగర్‌కర్నూల్ జిల్లా వారై ఉండాలని, గిరిజన తెగలకు చెందిన(లంబాడీ, చెంచు, ఎరుకల వంటి వారు విద్యార్థులు) అర్హులని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.1.50లక్షలు, పట్టణ ప్రాంతాల వారికి రూ.2లక్షలలోగా ఉన్నవారు అర్హులని తెలిపారు. దరఖాస్తులను జూన్ 6వ తేదీ వరకు జిల్లా గిరిజన అభివృద్ధి కార్యాలయం, మన్ననూర్, నాగర్‌కర్నూల్ జిల్లా లేదా నాగర్‌కర్నూల్‌లో జిల్లా కలెక్టరేట్ భవనంలోని మొదటి అంతస్తు రూమ్ నెంబర్ ఎఫ్-27 వద్ద అందజేసి రసీదు పొందాలన్నారు.

బిజినేపల్లిని సందర్శించిన ట్రైయినీ ఏఎస్‌వోలు

అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న బృందం సభ్యులు

బిజినేపల్లి/తాడూరు, మే 21 : బిజినేపల్లి మండలంలో మంగళవారం ఢిల్లీలోని స్టాఫ్ సెలక్షన్ కమిషన్ నుంచి ఎంపికైన అసిస్టెంట్ సెలక్షన్ ఆఫీసర్లు శిక్షణలో భాగంగా మండల కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అం గన్‌వాడీ కేంద్రం, మండల మహిళా సమాఖ్య, తాసీల్దార్ కార్యాలయం, మండల ప్రజాపరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు. వివిధ శాఖలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, కేంద్రం ప్రవేశపెట్టిన పథకాలు తదితర అంశాల గురించి తెలుసుకున్నారు. ఈనెల 21 నుంచి 24వ తేదీ వరకు వివిధ పథకాల గురించి తెలుసుకోనున్నారు. అలాగే తాడూరు మండలం అల్లాపూర్ గ్రామాన్ని మంగళవారం ట్రైనింగ్ ఏఎస్‌వోలు సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జ్యోతి మాట్లాడుతూ ఢిల్లీ నుంచి ఏఎస్‌వోలుగా మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం ద్వారా అల్లాపూర్‌లో ఐదుగురు ట్రైనింగ్ ఏఎస్‌వోలు సందర్శించి వివిధ రకాల అభివృద్ధి పనులపై అధ్యాయనం చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో బృందం సభ్యులు విద్యార్థులు, రవీందర్, సోని, ధర్వన్, సతేంద్ర, తాసీల్దార్ శ్రీరాములు, ఎంపీడీవో ఖతాలప్ప, ఎంపీవో లక్ష్మా నాయక్, గ్రామ కార్యదర్శి వినోద్ పాల్గొన్నారు.

గ్రామ దేవతల పండుగలతోనే ఐక్యత

ఎల్లమ్మ కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కశిరెడ్డి

కల్వకుర్తి, మే 21 : గ్రామ దేవతల పండుగలతోనే మధ్య ఐక్యత మరింత పె రుగుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కల్వకుర్తి మండలం మార్చాలలో నిర్వహిస్తున్న ఎల్లమ్మ బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే కశిరెడ్డి పాల్గొన్ని ఎల్లమ్మ కల్యాణోత్సవాన్ని తిలకించారు. పండుగల నిర్వహణలో భక్తిభావం తో ఐత్యతను చాటుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అనంతరం ఉత్సవాలకు హాజరైన ఎమ్మెల్యేను ఉత్సవ కమిటీ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ దవాఖానలో ఆపరేషన్ చేసిన ఎమ్మెల్యే

ఆపరేషన్ చేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేట, మే 21 : పట్టణంలోని ప్రభుత్వ దవాఖానలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆపరేషన్ చేశారు. అమ్రాబాద్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన నేనావత్ రాంలాల్ కొన్ని రోజులుగా కడుపులో గడ్డతో బాధపడుతున్నాడు. పేద కుటుంబానికి చెందిన రాంలాల్ ప్రైవేట్‌లో ఆపరేషన్ చేయించుకునే ఆర్థిక పరిస్థితి లేనందున గ్రామస్తులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే మంగళవారం సాయంత్రం అచ్చంపేటలోని ఏరియా దవాఖానలో ఆపరేషన్ చేసి గడ్డను తొలగించారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ ఇది వరకే ప్రభుత్వ దవాఖానలో దాదాపు ఎనిమిది ఆపరేషన్లు నిర్వహించారు. ఎమ్మెల్యేకు రుణపడి ఉంటామని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయనతోపాటు దవాఖాన సూపరింటెండెంట్ ప్రభు, డాక్టర్లు మహేశ్, మల్లేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలి

- అదనపు ఎస్పీ సీహెచ్ రామేశ్వర్

పోలీస్ వ్యవస్థపై విద్యార్థులకు వివరిస్తున్న అదనపు ఎస్పీ రామేశ్వర్

నాగర్‌కర్నూల్, మే 21 : విద్యార్థులు చదువులో లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని అదనపు ఎస్పీ సీహెచ్ రామేశ్వర్ సూచించారు. మంగళవారం స్థానిక సీఎన్‌ఆర్ పాఠశాలలో విద్యార్థులకు షీటీం ఆధ్వర్యంలో అవేర్‌నెస్ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అమ్మాయిలపట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించాలన్నారు.

అనంతరం దాదాపు 30 మంది విద్యార్థులను పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి పోలీస్ వ్యవస్థ ఎలా పనిచేస్తుందనే దానిపై వివరించారు. కార్యక్రమంలో ఎస్సై గోవర్ధన్, షీటీం ఏఎస్సై విజయలక్ష్మి, సభ్యుడు వెంకటయ్య, స్కూల్ అధ్యాపకులు పాల్గొన్నారు.

సప్లిమెంటరీ పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి

- అదనపు కలెక్టర్ సీతారామారావు

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సీతారామారావు

నాగర్‌కర్నూల్, మే 21: ఈనెల 24 నుంచి జూన్ 3వ తేదీ వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ సీతారామారావు అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ తన చాంబర్‌లో ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షపై సంబంధిత విభాగాలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 24 నుంచి జూన్ 3వ తేదీ వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పరీక్షలు ప్రతిరోజు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, తిరిగి 2:30 నుంచి 5:30 గంటల వరకు కొనసాగుతాయని పేర్కొన్నారు. ప్రశ్నాపత్రాలను ఆయా రూట్‌ల వారీగా పోలీస్ బందోబస్తు మధ్య తీసుకెళ్లాలని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, తగిన పోలీస్ బందోబస్తు ఉండేలా చూడాలని ఆదేశించారు. పరీక్షలు జరిగే సమయంలో పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచాలని, ఆదేశించారు. వేసవి తీవ్రత దృష్ట్యా ప్రతి పరీక్ష కేంద్రంలో నూ మంచినీటి వసతి అందుబాటులో ఉంచాలన్నారు. ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లతో ఆశ వర్కర్లు, ఏఎన్‌ఎంలను ఎగ్జామ్ సెంటర్లలో అందుబాటులో ఉంచాలని, పరీక్షలు కొనసాగే సమయాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని సం బంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు పరీక్ష సమయాలకు అనుగుణంగా బస్సులు నపిపేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా 654 మంది విద్యార్థులు హాజరు కానుండగా, మొదటి సంవత్సరం 4,037 మంది వి ద్యార్థులు, ద్వితీయ సంవత్సరంలో 2, 511 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. ఇందుకోసం జిల్లా పరిధిలో 21 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని, ప్రతి కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంట్ అధికారి ని నియమించడం జరిగిందని పేర్కొన్నారు. సమావేశంలో ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రైతు బీమా దరఖాస్తు పరిశీలన

వివరాలు తెలుసుకుంటున్న ఏఈవో రవితేజ

అచ్చంపేటరూరల్, మే 21 : మండలంలోని సిద్ధాపూర్‌కు చెందిన రైతు షేక్ కర్మోద్దీన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. అతడికి ఎకరన్నర భూమి ఉండడంతో గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన రైతుల బీమా పథకానికి దరఖాస్తు చేసుకున్నారు. 60 ఏండ్ల లోపు చనిపోవడంతో కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న సంబంధిత యజమాని చనిపోవడంతో ఆ కు టుంబాన్ని ఆదుకోవడానికి తక్షణమే రూ.5లక్షల ఇన్సూరెన్స్ డబ్బులు అందేటట్లు అప్పటి ప్రభుత్వం చర్యలు తీసుకున్నాది. అందులో భాగంగా రైతు చనిపోవడంతో కుటుంబ సభ్యులు వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించడంతో మంగళవారం వ్యవసాయ విస్తీర్ణాధికారి రవితేజ స్వయంగా చనిపోయిన రైతు కుటుంబ సభ్యులను కలిసి మృతి చెందిన రైతు భూమి విస్తీర్ణం, ఆధార్ కార్డు, నామిని రజీయాబేగం ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ పుస్తకం పూర్తి వివరాలు తెలుసుకోని రూ.5లక్షల ఇన్సూరెన్స్ పరిహారం అందించేందుకు ప్రభుత్వానికి నివేదికను అందజేస్తామని ఏఈవో తెలిపారు. కార్యక్రమంలో అధికారులు ఉన్నారు.

నర్సింహ స్వామికి ప్రత్యేక పూజలు

తిమ్మాజిపేట, మే 21 : తిమ్మాజిపేట మండలం అప్పాజిపల్లి గ్రామంలోని లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో మంగళవారం నర్సింహస్వామి జయంతిని భక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి అభిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు. వార్షికోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంతంలో సుదర్శన హోమంతోపాటు అంకురార్పణ నిర్వహించా రు. అనంతరం ఆయన కమిటీ సభ్యులు భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి, ఎస్సై నరేందర్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు భాస్కర్‌రెడ్డి, రాందేవ్, రాంచంద్రారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచులు తిరుపతమ్మ, ఉమాదేవి, రమేశ్, సుందరయ్య పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీకి ఘన నివాళి

అచ్చంపేటరూరల్/బిజినేపల్లి/వెల్దండ, మే 21 : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అచ్చంపేట, బిజినేపల్లి, వెల్దండ మండలాల్లో రాజీవ్ గాంధీ వర్ధంతిని నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ నివాసంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కేసు నమోదు

బల్మూరు, మే 21 : మండలంలోని మహదేవపూర్ గ్రామ శివారులో ఉన్న వ్యవసాయ భూమిలో కంచెను ఏర్పాటు చేస్తుంటే అదే గ్రామానికి చెందిన కిరణ్‌కుమార్‌రెడ్డి, శాశంక్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, చిన్నారెడ్డిలు అంతటి మల్లేశ్‌పై దాడి చేశారని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై బాలరాజు మంగళవారం తెలిపారు.

నిందితులను అరెస్ట్ చేయాలి

పెద్దకొత్తపల్లి, మే 21: మండలంలోని చిన్నకారుపాములలో ఎంపీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ నాయకులు బీజేపీ, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలపై దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో చికిత్స పొందిన కార్యకర్తలను బీజేపీ జిల్లా అధ్యక్షుడు సుధాకర్‌రావు, ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి శివ మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైనా.. సంబంధిత వ్యక్తులను పోలీసులు ఇప్పటికీ అరెస్ట్ చేయకపోవడం దురదృష్టకరమన్నారు. వెంటనే నిందితులను అరెస్టు చేయకపోతే మండలకేంద్రంలో ఆందోళన చేపడుతామన్నారు. కాంగ్రెస్ నాయకులు దాడులతో భయభ్రాంతులకు గురిచేస్తే భయపడేవారు లేరన్నారు. పరామర్శించిన వారిలో బీజేపీ మండల అధ్యక్షుడు భీమేశ్‌రెడ్డి తదితరులున్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

తిమ్మాజిపేట, మే 21 : మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం 2003-04 సంవత్సరం పదో తరగతి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో తమ పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. మిత్ర ఫౌండేషన్ పిలుపు మేరకు ఇక నుంచి ప్లాస్టిక్ రహితంగా జీవనాన్ని కొనసాగిస్తామని తీర్మానం చేశారు.

బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్‌కట్ చేస్తున్న అభిమానులు



వెల్దండ, మే 21 : వెల్దండ మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ రాష్ట్రనేత, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు, బీఆర్‌ఎస్ కార్యకర్తల ఆధ్వర్యంలో మంగళవారం వెల్దండలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ పార్టీ మండల కార్యాలయం వద్ద కేక్‌కట్ చేసి, స్థానికి ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పెద్దాపూర్ గ్రామంలో కేక్‌కట్ చేసి సంబురాలు జరిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్టారాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ హైజాక్, సింగిల్‌విండో డైరెక్టర్ శేఖర్‌ముదిరాజ్, చల్లా మధుసూదన్‌రెడ్డి, కొండల్‌యాదవ్, బీమయ్య గౌడ్, మాజీ ఉప సర్పంచ్ నర్సింహముదిరాజ్, శంకర్‌నాయక్, సోమయ్య, ఆర్కెగౌడ్, గణేశ్, శేఖర్, దేవేందర్, నాయకులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

వెల్దండ, మే 21 : వెల్దండ మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ రాష్ట్రనేత, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు, బీఆర్‌ఎస్ కార్యకర్తల ఆధ్వర్యంలో మంగళవారం వెల్దండలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ పార్టీ మండల కార్యాలయం వద్ద కేక్‌కట్ చేసి, స్థానికి ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పెద్దాపూర్ గ్రామంలో కేక్‌కట్ చేసి సంబురాలు జరిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్టారాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ హైజాక్, సింగిల్‌విండో డైరెక్టర్ శేఖర్‌ముదిరాజ్, చల్లా మధుసూదన్‌రెడ్డి, కొండల్‌యాదవ్, బీమయ్య గౌడ్, మాజీ ఉప సర్పంచ్ నర్సింహముదిరాజ్, శంకర్‌నాయక్, సోమయ్య, ఆర్కెగౌడ్, గణేశ్, శేఖర్, దేవేందర్, నాయకులు పాల్గొన్నారు.

180 మందికి కంటి పరీక్షలు

ప్రజలకు కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

వంగూరు, మే 21 : మండలంలోని డిండిచింతపల్లిలో శంకర నేత్రాలయ దవాఖాన చెన్నై, ఇందుర్తి సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరంలో మంగళవారం 180 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వారిలో 28 మందిని కంటి ఆపరేషన్ కోసం గుర్తించినట్లు శంకర నేత్రాలయ ఇన్‌చార్జి అరుణ్‌కుమార్ తెలిపారు. ఈనెల 28వ తేదీ వరకు వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని, ఆయా గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సరిత, రాజేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నేత్ర వైద్యులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

ఆర్థిక సాయం అందజేస్తున్న బాల్యమిత్రులు

వెల్దండ, మే 21 : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కొట్ర గ్రామానికి చెందిన వసంతపు మహేశ్‌యాదవ్ కుటుంబానికి పదో తరగతి బాల్యమిత్రులు చేయూతనందించారు. ఈ సందర్భంగా మంగళవారం కొట్రలో మహేశ్ కుటుంబాన్ని వారు పరామర్శించి అందరూ కలిసి పోగుచేసిన రూ.27వేలు నగదును బాధిత కుటుంబానికి అందజేసి మనోధైర్యాన్ని కల్పించారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో బాల్యమిత్రులు మట్ట చంద్రకాంత్, కొండల్‌యాదవ్, సాయిబాబు, గణేశ్‌గౌడ్, వెంకటేశ్, రాఘవేందర్, ప్రవీణ్, కుటుంబ సభ్యులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.

NT-327722-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794